


"మీరు దిగాల్సిన స్టాప్ వచ్చింది సార్ !"

శూన్యంలోకి చూస్తున్న నేను కండక్టర్ కేకతో ఉలిక్కిపడ్డాను

"థాంక్యూ!" అంటూ సూట్‌కేసు పుచ్చుకొని బస్సు దిగాను

పచ్చటి చేల నడుమ పొడవుగావున్న కంకర రోడ్డుమీద నడక సాగించాను అప్పటికింకా సూర్యుడు పూర్తిగా అస్తమించలేదు

ఆకాశంలో కొంగలు బారులుతీరి పరుగులు తీస్తున్నాయి

ఏపుగా పెరిగిన వరి పైరులు గాలికి తలలు వాడిస్తూ నాట్యం చేస్తున్నాయి చలిమాత్రం శరీరాన్ని వణికించసాగింది ఈ చలిలో ఓ మైలు దూరం నడవాలన్న విషయం గుర్తుకు వచ్చేసరికి నా శరీరం మరింత వణకసాగింది మురుగుకాల్వ

వంతెనమీదికి వచ్చాక సూట్‌కేసు తెరచి మఫ్లర్‌ను బయటకు తీసాను గాలి వెళ్ళకుండా చెవులచుట్టూ చుట్టుకొని నడక సాగించాను

అసలీరోజు నేనిలా ఈ రోడ్డుమీద నడవాల్సి వస్తుందని కలలోకూడా అనుకోలేదు ముందురోజు సాయంత్రం నేను ఆఫీసునుంచి యింటికి రాగానే నాన్నగారు పిల్చి 'నువ్వు మీ మామయ్య దగ్గరకు వెళ్ళిరావాలిరా !' అన్నారు నాన్నగారు హఠాత్తుగా ఈ వార్త చెప్పగానే నేను ఆశ్చర్యపోయాను 'మీ మామయ్య సంగతి నాకు బాగా తెల్సురా ! స్వయంగా ఇంటికివచ్చి ఆహ్వానించలేదన్న మిషతో పద్మ పెళ్ళికి ఎగ్గొట్టినా మనం ఆశ్చర్యపడనక్కర్లేదు ' అన్న నాన్నగారి మాటలను వంటింట్లోంచి అమ్మ విన్నది కాబోలు చీరకొంగుతో చేతులు తుడ్చుకొంటూ వచ్చి 'మా అన్నయ్యను ఏమీ ఆక్షేపించనక్కర్లేదు మేనకోడలు పెళ్ళికి ఎగ్గొట్టే మూర్ఖుడుకాదు !' అంది 'మామయ్యగారి వూరు వెళ్ళాలంటే నాకు చాలా భయం ! దారీ డొంకలేని వూరు !' అని నేను అనగానే 'నీకా భయం అక్కర్లేదురా ! ఈమధ్య మీ మామయ్య పంచాయితీ ప్రెసిడెంట్ అయ్యాడుగా ! వాళ్ళ ఊరికి రోడ్లు, బస్సులు, కరెంటు వగైరా సౌకర్యాలన్నీ ఏర్పాటు చేసుకొన్నాడులే ! బస్సు దిగి నువ్వు తిన్నగా మీ మామయ్య యింటికి వెళ్ళొచ్చు' అన్నారు నాన్న ఆ రాత్రికి రాత్రే బయల్దేరాను విజయవాడ చేరే సరికి మర్నాడు పదయింది భోజనంగ్రటా చేసి మామయ్యగారి వూరిమీదుగా వెళ్ళే బస్సెక్కాను దార్లో బస్సు చెడిపోయి ఓ అరగంట ఆలస్యమైంది ఎంత త్వరగా వాళ్ళ వూరు చేరుకొందామనుకొంటు న్నానో అంతకంటె ఎక్కువ ఆలస్యమైపోతూంది బయల్దేరిన క్షణం బాగుండలేదేమో ?

ఆలోచనల్లోపడి ఆ ఊరి పరిసరాలకు చేరుకొన్నాను ఊరి మొదల్లో వున్న పెద్ద పెద్ద మర్రి చెట్లు గొడుగులు వేసుకొని కాపలా కాస్తున్న సిపాయిలను స్ఫురింపజేస్తున్నాయి

ఆ చెట్ల నీడలో తలదాచుకొన్న మనుషుల్ని చూడగానే నా గుండె గుభేలుమంది ఆ చెట్లక్రింద ఆడవాళ్ళు, మగవాళ్ళు, పిల్లలు జట్లు జట్లుగా కూర్చునివున్నారు కొంతమంది ఇటుక రాళ్ళ పొయ్యిలమీద వంట చేసుకొంటున్నారు మరికొంత మంది చిరిగిపోయిన ఈతాకుల చాపలను పరచుకొని నడుం వాల్చటానికి సిద్ధపడ్డారు వాళ్ళ తాలూకు సామాన్లు కొన్ని మర్రిచెట్ల కొమ్మలకు వ్రేలాడు తున్నాయి వాళ్ళందరూ చెట్లక్రింద బ్రతకాల్సిన దుస్థితి ఎందుకు కల్గిందో ఎంత ఆలోచించినా అర్థంకాలేదు పెద్ద పెద్ద పట్టణాల్లో ఫుట్‌పాత్‌ల మీద జీవితాలు గడుపుతున్న దురదృష్టవంతులు వున్నారని విన్నానుగాని, గ్రామాల్లోకూడా తల దాచుకోటానికి చోటులేని యిలాంటి నిర్భాగ్యులు వుంటారని ఎన్నడూ ఊహించలేదు

"ఏం అబ్బాయిగారూ ! ఇదేనా రావటం ?" అన్న పల్కరింపు వినగానే తలెత్తి చూశాను

ఎదురుగా ఓ ముసలాయన కన్పించాడు

"ఏమిటయ్యా, ఆశ్చర్యంగా చూస్తున్నావే ? నువ్వు మా వీరభద్రం మేనల్లుడివికదూ !"

"అవునండి ! మీకెలా తెలుసు ?"

' భలేవాడివోయ్ ! రెండేళ్ళక్రితం నేను, మీ మామయ్య హైద్రాబాద్ వచ్చాం ! మీ యింట్లో ఓపూట భోజనంకూడా చేశాం !"

"అలాగా !" అన్నాను అడుగులు వేస్తూ

ఊళ్ళో ఎక్కడ చూసినా పెంకుటిల్లు, డాబాలే ! లోగడ నేను వచ్చినపుడు ఆ ఊళ్ళో అన్నీ తాటాకు యిళ్ళే ! పదేళ్ళకాలంలో ఊరు బాగా మారిపోయింది రోడ్డు కిరుప్రక్కల వున్న యిళ్ళ వైపు పరీక్షగా చూస్తూ అడుగులు వేస్తున్నాను ఊరంతా చాలా సందడిగా వుంది ఎటు చూసినా మామిడి తోరణాలు, రంగురంగుల కాగితం జెండాలు నయనానందకరంగా వున్నాయి జనమంతా చక్కగా దుస్తులు ధరించి రోడ్డుమీద హడావిడిగా తిరుగుతున్నారు పిల్లలు ఆనందంతో రోడ్లవెంట గంతులు వేస్తున్నారు

"ఊరంతా ఉత్సాహంగా వుంది ఏమిటండీ విశేషం ?" అని ప్రక్కనున్న మీసాలాయన్ని అడిగాను

"అరె ! నీకింకా తెలీదా ? ఈవూళ్ళో దేవుడు వెలిశాడు ఆయనకు ఓ పెద్ద మందిరం కట్టించాం ఇవ్వాళ మినిస్టర్‌గారు ఆ మందిరాన్ని వోపెన్ చేస్తారు ఇక కొద్దిసేపట్లో మినిస్టర్‌గారు వస్తారు "

"అయితే మా మామయ్య చాలా బిజీగా వుంటాడన్నమాట "

"అసలు ఆ మందిర నిర్మాణానికి ముఖ్య కారకుడు మీ మామయ్యేనయ్యా ! ఆయన నడుం కట్టబట్టే మేమంతా పూనుకొని నెలరోజుల్లోనే మందిరాన్ని నిర్మించాం ! ఆ అడుగో ! మీ మామయ్యగారి పాలేరు వస్తున్నాడు ! పిలుస్తానుండు" అంటూ చప్పట్లుకొట్టి ఓ నల్లటి యువకుణ్ణి పిల్చాడు అతను దగ్గరకు రాగానే "మీ దొరగారి మేనల్లుడు పట్నంనుంచి వచ్చాడురా! జాగ్రత్తగా యింటికి తీసికెళ్ళు" అన్నాడు నా చేతిలోని సూట్‌కేసును లాక్కొని అతనికి అందిస్తూ

"రండి, బాబుగారూ !" అంటూ అతను నడక సాగించాడు

మీసాలాయన "వస్తాను బాబూ !" అంటూ ప్రక్క వీధిలోకి వెళ్ళిపోయాడు

మరో ఐదు నిమిషాల్లో మామయ్యగారి బంగళా చేరుకొన్నాం

గేటు తీసుకొని లోపలికి అడుగు పెడ్తుండగా "ఛీ ! పోరా వెధవా !" అన్న మామయ్య కంఠం విన్పించింది


"ఏంటి మామయ్యా ! రాక రాక అల్లుడు వస్తే పొమ్మని తిడ్తున్నావ్" అన్నాను హాస్యంగా

నన్ను చూడగానే మామయ్య కొయ్యబొమ్మలా మారిపోయాడు

"అరె మధు నువ్వట్రా ? యిదేనా

## మిస్ ఇంటర్‌వ్యూ

*



కుమారి ఎస్ మీరా యింగ్లీష్ మీడియంలో 'బెస్ట్' 1974-'75 సం నికి గాను వాళ్ళ స్కూలు వాళ్ళు యీ అమ్మాయిని ఉత్తమ విద్యార్థినిగా గుర్తించి ఒక షీల్డు బహూకరించారని చెప్పిరది సినిమాల మీద మీరాకి చాలా అభిప్రాయం వుంది "నేటి సినిమాలు కేవలం కాలక్షేపం కోసరమే పనికొస్తున్నాయి వాటిల్లో నీతి తక్కువ అంచేత విద్యార్థి దశలో ఎక్కువ సినిమాలు చూడరాదు" — అందుకనే యీ అమ్మాయి తక్కువ సినిమాలు చూస్తుంది అమితాబ్‌బచ్చన్ జయాబాధురీలు అంటే యిష్టం చాలా హాబీలున్నాయి స్టాంప్‌లు సేకరించటం, గేయాలు, నాటికలు గ్రటా రాయటం, పెద్దవాళ్ల మాటలు వినటం యిత్యాదులు సితార్ అన్నా, వీణ అన్నా, సరదా సంగీతం నేర్చుకుందా మనుకుంటున్నది

ప్రధాన మంత్రి యిందిరాగాంధి గురించి యిలా అన్నది "ఆమె రాజ్య కాలంలో దేశ పరిస్థితి ఏమీ బాగుపడ లేదు ఆమె మొదలుపెట్టిన "గరీబీ హటావో" ఉద్యమం 'గరీబీ కో హటావ్' ఉద్యమంగా తయారైంది ధరలాకాశాన్నంటుతున్నాయి నిత్యావసర వస్తువులు కరువైపోతున్నాయి అందుచేతనే బంగ్లాదేశ్ ప్రజలను కాపాడిన ఆమెకు ప్రపంచ ప్రశంసలందాయితప్ప దేశ ప్రజానీకం ప్రశంసలు అందలేదు" అంటూ చాలా చెప్పింది

డాక్టర్ అయి ప్రజాసేవ చేయాలన్న ఆశ వున్న 'మీరా'కి రచయిత్రిగా కూడా రాణించాలనుందిట !

తల్లిదండ్రులు గురించి మీరా యిలా అంటున్నది "మనం ఏ వయస్సులో వున్నా తల్లిదండ్రులకు వారి సలహాకు గౌరవం యివ్వాలి ఎందుకంటే వారు అనుభవజ్ఞులు కాని మారుతున్న కాలంతోపాటు పిల్లల మనస్తత్వంలో, భావాలలో, ఆదర్శాలలో మార్పులు వస్తూంటాయి వాటిని మూఢాచారాలతో అణగ్రతొక్కకుండా తల్లిదండ్రులు కూడా వుండాలి వుంటేనే యువతరానికి వారిపై గౌరవం పెరుగుతుంది అంటుందీ హైద్రాబాద్‌అమ్మాయి మంచిదేగా ★

రావటం! రా రా! అక్కడే నిలబడిపోయావే? అంటూ ఆహ్వానించాడు

బాబూ! ధరమపెబుదులు! ఓ పాతగుడ్డ యివ్వండి! దీనంగా అర్థించింది ఓ కంఠం

ఒరేయ్! నీకాద్రటూ చెప్పేది? పాత గుడ్డలు ఎప్పుడు కావాలంటే అప్పుడు దొరుకుతా యనుకొన్నావా? ఫో ఫో అని కసురుకొన్నాడు మామయ్య

ఎదురుగావున్న వ్యక్తిని చూడగానే జాలేసింది శరీరమ్మీద గోచీతప్ప యేమీ అచ్ఛాదనలేదు చేతిలో మాత్రం ఓ గిన్నె వుంది

సలికి సచ్చిపోతున్నాము దొరా! అతని కంఠం వణికింది

ఒరేయ్ హనీశూ! ఆణ్ణి బయటకుగెంటి గేటువేసేరా! అని నా వెనుకనున్న పాలేరుకు పని పురమాయించి నన్ను మేడమీదికి తీసికెళ్లాడు మామయ్య

ఏమేవ్ మీ అల్లుడొచ్చాడు హైదరాబాద్ నుంచి! అంటూ అత్తయ్యను పిల్చాడు

ఏమయ్యా! ఎప్పుడు రావటం? అంతా కులాసాయేనా? అంటూ నవ్వుతూ పలామర్శించింది అత్తయ్య

నాకసలు చాలా పనులున్నాయి! మినిష్టర్ గారు వచ్చే వేళయింది! శాంతా! స్వామివారికోసం తెప్పించిన పట్టు పీతాంబరాలు ఇలా తెచ్చియివ్వు! అని అడగ్గానే అత్తయ్య గదిలోకి వెళ్లి ఓ పాకెట్ తీసుకువచ్చి మామయ్యకు అందించింది

చూడు శాంతా! మధు స్నానంచేస్తాడు కాని వెంకణ్ని ఎర్రి నీళ్లు తోడమను! అని అత్తయ్యకు ఆజ్ఞాపించి నావైపు తిరిగి చూడు మధూ! ఇవ్వాళ మా వూళ్లో కృష్ణ మందిరాన్ని ఓపెన్ చేయటానికి మంత్రిగారొస్తున్నారు స్నానంచేసి నువ్వుకూడా అలా మందిరం దగ్గరకు రావయ్యా! అనేసి గబగబ మెట్లుదిగి వెళిపోయాడు

మరో అరగంటలో స్నానాదులు ముగించుకొని అత్తయ్య వేసిన కుశల ప్రశ్నలకు సమాధానాలు కూడా చెప్పి కృష్ణ మందిరం దగ్గరకు బయల్దేరాను.

"మందిరం కట్టింది ఏ వీధిలో నత్తయ్యా?" అని అడిగాను అత్తయ్యను.

# పిచ్చివాడి కల

నీకు బాగా పరిచయమున్న ప్రదేశమే! నీవు చిన్నప్పుడు సెలవులకని వచ్చి కోతికొమ్మచ్చి లాడటానికి వెళ్లేవాడివే—ఆ స్థలంలోనే! గుర్తులేదా? అంటూ నవ్వింది అత్తయ్య

అంటే రేవొడ్డున వున్న మామిడితోపు దగ్గరా? ఆశ్చర్యంగా అడిగాను

అవునయ్యా! అక్కడే! అయినా ఆ స్థలం యిప్పుడు బాగా మారిపోయిందిలే! మొన్నటిదాకా లేబర్ గుడిసె లుండేవక్కడ!

మరి ఆ గుడిసెల్లోని మనుష్యులు ఎక్కడకు వెళ్లారు? అని నేను ప్రశ్నించగానే అత్తయ్య అదోలా ముఖంపెట్టి (నేను వేసిన ప్రశ్న అమాయకు డన్న ధోరణిలో) ఎక్కడికి పోతారు? ఎవరిదారిన వాళ్లు పోయారు! అదిసరే! నీకు దారి తెలుస్తుందో లేదో ఎవరినైనా తోడు పంపనా? అని అడిగింది

అక్కర్లేదులే అత్తయ్యా! నేను వెళ్లగలను! అంటూ మేడదిగి వచ్చాను

ఐదు నిమిషాల్లో మందిరం దగ్గరకు చేరుకొన్నాను

అక్కడంతా కోలాహలంగా వుంది

ఎటు చూసినా ఉత్సాహమే!
ఎటు చూసినా ఆనందమే!
రంగు రంగుల షామియానాలు!
రంగు రంగుల విద్యుద్దీపాలు!
రంగు రంగుల మనుష్యులు!
రంగు రంగుల మనస్తత్వాలు!
రకరకాల వాహనాలు!
రకరకాల వాద్యనాదాలు!
రకరకాల వయస్కులు!
రకరకాల కానుకలు!

జనమంతా సింహద్వారం నుండి లోపలికి వెళ్లటానికి హడావుడి పడుతున్నారు నేనుకూడా నెమ్మదిగా మందిర ప్రాంగణంలోకి అడుగుపెట్టాను

విశాలమైన ప్రాంగణంలో నిర్మింపబడ్డ ఆ మందిరం మనోజ్ఞంగా వుంది. ఆ మందిరానికి శోభనిచ్చిన రంగులు, పాలరాతి కట్టడాలు ఆ మందిర నిర్మాణం ఎంత డబ్బును హరించిందో తెలియజేస్తున్నాయి ప్రారంభోత్సవ కార్యక్రమం ప్రారంభమైపోయింది మినిష్టర్‌గారు తదితర పెద్దలు గర్భగుడిలోనే వున్నారు ఒకరినొకరు త్రోసుకొంటూ జనం గర్భగుడిలోకి ప్రవేశించటానికి ప్రయత్నిస్తున్నారు నాకు మాత్రం ఎందుకనో ఆ జనాన్ని త్రోసుకొని లోపలికెళ్లి దేవుణ్ణి చూడా లనిపించలేదు కాని మామయ్యగారి పాలేరు అటు వెళ్తూ తప్పుకోండి! ప్రెసిడెంటుగారి మేనల్లుడొచ్చారు! అంటూ జనానికి హెచ్చరికచేసి నాకు దారిని కల్పించి లోపలికి తీసికెళ్లాడు అక్కడ మినిష్టర్‌గారితో సహా పెద్దలందరూ జడ్జీముందు నిలబడ్డ దోషుల్లా తలలు వంచుకొని చేతులు కట్టుకొన్నారు పురోహితులు మంత్రాలు చదువుతున్నారు మామయ్య ప్యాకెట్ విప్పి పట్టు పీతాంబరాలను స్వామివారి విగ్రహానికి అలంకరించాడు నా దృష్టి కృష్ణ విగ్రహమ్మీదికి మళ్లింది!

గతుక్కుమన్నాను!

ఏదో స్మృతి మనస్సులో కదలాడింది—

దాదాపు పది సంవత్సరాల క్రితం దసరా సెలవుల్లో నేనీ వూరు వచ్చాను అదే సమయంలో ఆ ఊరికి ఓ పిచ్చివాడు వచ్చాడు పిల్లలందరూ వాడిచుట్టూ చేరి వాణ్ణి ఏడిపించారు వాడి చేతిలో ఓ పెద్ద మూటకూడా వుంది దాన్ని లాక్కొని అందులో ఏముందో చూడాలని కుర్రాళ్లందరూ నిర్ణయించుకొన్నారు అందుకనే వెంటపడ్డారు మా బాబు మా కన్నతండ్రి అంటూ కుర్రాళ్లకు అందకుండా పరుగుతీశాడు కుర్రాళ్లు వాణ్ణి చాలా దూరం వెంబడించారు కాని పిచ్చివాడు ఎవ్వరికీ దొరక్కుండా రేవొడ్డుకు పారిపోయాడు ఆకాశంలో దట్టంగా మబ్బులు పట్టడంచేత వాన వస్తుందని భయపడి పిచ్చివాణ్ణి అంతటితో వదిలేశారు కుర్రాళ్లు కాని నాకుమాత్రం వాడి మూటలో వున్న వస్తువును తెల్సుకోవాలనే జిజ్ఞాస ఎక్కువైంది వానచినుకులు పడుతున్నా లెక్కచేయకుండా పిచ్చివాడు వెళ్లినవైపు పరుగుతీశాను వాన ఎక్కువయ్యేసరికి ఓ మామిడిచెట్టు దగ్గర కెళ్లి తల దాచుకొన్నాను ఆ పిచ్చివాడుకూడా నావైపే వస్తున్న విషయాన్ని గమనించి వాడికి కన్పించకుండా వుండాలనే వుద్దేశ్యంతో చెట్టుచాటుకు వెళ్లాను వాడు చెట్టు ప్రక్కనుంచే కొంతదూరం వెళ్లాక ఠక్కున ఆగిపోయాడు ఆకాశమ్మీదికి ఓసారి పరీక్షగా చూశాడు వాన కురుస్తూనేవుంది

అయ్యో బాబూ! నువ్వుకూడా తడిసిపోతున్నావా? అంటూ మూటను క్రిందికి దించుతూ చూశాడు ఓ మూల చిన్న గొయ్యి కన్పించింది గబగబ గొయ్యి దగ్గరకు ఆ మూటను తీసుకువచ్చాడు

నీకు తొందర్లోనే పెద్ద మేడ కట్టిస్తాలే బాబూ! అందాక యిక్కడ పండుకో అంటూ మూటవిప్పి అందులో వున్న వస్తువును బయటకు తీశాడు అది కృష్ణ విగ్రహం!



వైకుంఠపాళి లో ఇద్దరు విలన్‌లు